# <u>గాజా మరియు ఇస్రాయెల్ లో పెరిగిన హింసాత్మక ఘటనలపై అడిగిన మీడియా ప్రశ్నకు విదేశీ ప్రవక్త జవాబు</u>

జులై 10, 2014

ఇటీవల గాజా మరియు ఇస్రాయెల్ లో పెరిగిన హింసాత్మక ఘటనలపై అడిగిన మీడియా ప్రశ్నకు విదేశీ ప్రవక్త ఈ క్రింది జవాబు చెప్పారు:

"పాలెస్టిన్ మరియు ఇస్రాయెల్ ల మధ్య ఇటీవల బాగా పెరిగిన హింసాత్మక ఘటనలు ముఖ్యముగా గాజా లో ఎందరో సామాన్య నాగరికుల ప్రాణాలను బలిగొని మరియు ఆస్తి నష్టం చేసిన విమాన దాడులను తెలుసుకొని మేము తీవ్రముగా ఆందోళన చెందుతున్నాము. అదే సమయములో సరిహద్దు ఇవతలనుంచి ఇస్రాయెల్ లోని లక్ష్యాలపై రాకెట్ దాడులతో జరుగుతున్న కవ్వింపు చర్యలను చూసి కూడా భారత్ ఆందోళన చెందుతుంది.

ఇరు పక్షాలను వీలున్నంత సంయమనము పాటించాలని మరియు ఆ ప్రాంతములోని శాంతిని మరియు భద్రత ను పాడుచేసి అక్కడి పరిస్తితిని మరింత విషమం చేసే చర్యలు చేయద్దని భారత్ వారికి పిలుపు నిస్తుంది.

ఆ ప్రాంతములో మరియు అక్కడ ప్రజల కు వున్న సమస్యలు తీర్చటానికి చర్చలు ఒక్కటే సరి అయిన మార్గమని భారత్ గట్టిగా నమ్ముతుంది. పాలెస్టిన్ సమస్యకు సమగ్రమైన పరిష్కారము కోసము శాంతి ప్రక్రియ లో ఒప్పుకొన్న బాధ్యతలకు అనుగుణముగా, ఇరు పక్షాలు కూడా చర్చలు వీలున్నంత తొందరగా తిరిగి చర్చలు మొదలు పెట్టాలని భారత్ వారికి పిలుపు నిస్తుంది."

న్యూ ఢిల్లీ
జులై 10, 2014